www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 29 జూన్ 2024
5
తిరుపతి



రేపు 'ఎర్రజెండా నీడన నా అనుభవాలు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సిపిఎం సీనియర్ నేత 83 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అవనిగడ్డ వీరవర్మ తాను కమ్యూనిస్టుగా నిర్వహించిన ఉద్యమాలు, వాటి అనుభవాలను గ్రంథస్తం చేశారని, ఆ పుస్తకావిష్కరణ సభ 30వ తేదీన వేమన విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు లతో పాటు తిరుపతి నగరానికి చెందిన పలువురు వామపక్షాల నేతలు, నగర ప్రముఖులు పాల్గొంటారని, సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అన్నదాతలకు మోదం... వినియోగదారులకు ఖేదం
ధర ఇలాగే ఉంటే టమోటా రైతుకు లక్షల్లో లాభం
కుప్పంలో కూరగాయలు పండిన చోటల్లా 'పసిడి'

కూరగాయలు... లాభాల సా(బా)గు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కుప్పం కూరగాయల సాగుకు పెట్టింది పేరు.. కూరగాయలే కాదు ఆకుకూరలు, పూలు, పండ్లు విస్తారంగా పండిస్తారు.. అక్కడి వాతావరణం బెంగుళూరుకు దగ్గరలో ఉండడంతో చల్లగా ఉంటుంది. కూరగాయల సాగుకు అనువుగా ఉంటుంది. దీంతో అన్నదాతలు ఈ ప్రాంతంలో ఎక్కువగా కూరగాయలను సాగు చేయడానికే ఎక్కువ మక్కువ చూపుతారు. అయితే ఎన్నడూ లేని విధంగా కూరగాయల ధరలు ఈసారి మండుతున్నాయి. ఇది వినియోగదారులకు ఇబ్బందిగా అనిపిస్తుంటే, కూరగాయలు సాగు చేసే అన్నదాతలకు ఆనందం కనిపిస్తోంది.. కూరగాయలు కొనలేక వినియోగదారులు మాంసాహారం వైపు మొగ్గుచూపుతున్నారు. కూరగాయల ధరలు గుడ్లు, చికెన్, ఎండుచేపలు, మటన్‌తో పోటీ పడుతుండడంతో వాటినే ఎక్కువగా తింటున్నారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని నల్లరేగడి నేలల్లో సాగు చేసిన కూరగాయలన్నీ 'నల్ల బంగారాన్ని' తలపిస్తున్నాయి.

కుప్పం నియోజకవర్గంలో 3వేల ఎకరాల్లో కూరగాయలను సాగు చేస్తుంటారు. రోజుకు టన్నుల కొద్దీ బెంగుళూరు, చెన్నయ్, విజయవాడ, హైదరాబాద్, తిరుపతి మార్కెట్లకు వస్తుంటాయి. ఉత్తర భారతదేశంలో పండే ఉర్లగడ్డ, తెల్లగడ్డ, బీన్స్, ఎర్రగడ్డ సైతం ఈ ప్రాంతంలో పండుతాయి. క్యాబేజీ, క్యాలిఫ్లవర్‌కు పెట్టింది పేరు. అనుకున్న సమయానికి వర్షాలు పడకపోవడం, నీళ్లు కట్టి చేతికొచ్చిన పంటను తీసుకునే లోపే అకాల వర్షాల వల్ల ఇంత రేట్లు పెరిగాయని రైతు రామప్ప 'ప్రజాశక్తి'కి తెలిపారు. గతంలో కుప్పం మార్కెట్‌కు ఒక బ్యాగ్ తెస్తే వంద రూపాయల నోట్‌కు బ్యాగ్ నిండేదని, ప్రస్తుతం ఒక కూరగాయ మాత్రమే కొనాల్సి రావడం ఆశ్చర్యంగా ఉందని వినియోగదారుడు విద్యాసాగర్ (టీచర్) అన్నారు. కొత్తిమీర కట్ట కుప్పంలో 5-10 రూపాయల విలువ చేస్తుంది. అలాంటి కొత్తిమీర ఘుమఘుమలతో పాటు రేటు చూస్తే కట్ట రూ.60 పలుకుతోంది. ఒక్క సొరకాయ మాత్రమే కిలో రూ.20 ఉంది. కూరగాయలను పరిశీలిస్తే కుప్పంలో పండిన పంట అక్కడి ప్రజలకు సైతం కొనాలంటే భారంగా ఉండటం గమనార్హం.

కొనేందుకు ముందుకు రావడం లేదు
స్వరూప, కూరగాయల వ్యాపారి, కుప్పం

నేను పదేళ్లుగా కుప్పం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కూరగాయల అంగడి పెట్టుకుని జీవిస్తున్నాను. ఇక్కడే పంట పండుతుంది. దీంతో నేరుగా రైతు దగ్గరకు వెళ్లి పంట కొంటున్నాను. కిలోపైన ఐదో, పదో అదనంగా లాభం పెట్టుకుని అమ్ముతున్నాం. అయితే కూరగాయల ధరలకు వినియోగదారులు భయపడి కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ధర ఎక్కువగా ఉండడంతో ధర తగ్గించి ఇవ్వలేకపోతున్నాం. అయితే మూడు రోజులైతే కూరగాయలు కుళ్లిపోతాయి. కష్టమర్లకు కూరగాయలు ఇవ్వలేకపోతున్నాం. తక్కువకు అమ్మలేకపోతున్నాం. కుళ్లిపోయాక ఆవులకు వేస్తున్నాం తప్ప వినియోగదారులకు ఇవ్వలేకపోతున్నాం. ఏదిఏమైనా ప్రస్తుతం ధర బాగుందని చెబుతున్నా కష్టకాలమే.

ఇదే ధర ఉంటే రూ.3-4 లక్షలు లాభం

గత ఏడాది మా తమ్ముడు ఎకరా 10 సెంట్లలో టమోటా సాగు చేశాడు. లక్షా 70వేల రూపాయలు పెట్టుబడి పెట్టాడు. నారు, ఎరువులు, కూలి, కట్టెలు, దారాలన్నింటికీ ఖర్చు చేశాడు. చాలా తక్కువ రేటు పలికింది. బాక్స్ (16 కిలోలు) రూ.30 ధర పలికింది. కూలి కూడా రాలేదని రోటోవేటర్‌తో దున్నేశాడు. అప్పట్లో నష్టం రావడంతో ప్రస్తుతం ఈ ఏడాది కనకాంబరం సాగు చేస్తున్నాడు. అయితే ప్రస్తుతం కూరగాయల ధరలు బాగుండడంతో నాటలేదన్న బాధ నా తమ్ముడిలో ఉంది. అయితే నేను ఈ ఏడాది 54 సెంట్లలో టమోటా సాగు చేశాను. ప్రస్తుతం బాక్స్ (16 కిలోలు) రూ.700-800 ధర పలుకుతోంది. 70వేలు పెట్టుబడి పెట్టారు. ఇదే ధర ఉంటే 3-4 లక్షలు లాభం వచ్చే అవకాశం ఉంది.

కూరగాయలు (కిలో)	ధర (రూ)
వంకాయలు	రూ.60
టమోటా	రూ.80
బీన్స్	రూ.80
పందిరి చిక్కుడు	రూ.80
పచ్చిమిర్చి	రూ.90
బెండకాయ	రూ.40
క్యాబేజీ	రూ.30
బీరకాయ	రూ.50
క్యారెట్	రూ.70
మునక్కాయ	రూ.180
కాకరకాయ	రూ.80
ముల్లంగి	రూ.40
తెల్లగడ్డ	రూ.200
ఎర్రగడ్డ	రూ.40
బీట్‌రూట్	రూ.60
సొరకాయ	రూ.20
కొత్తిమీర కట్ట	రూ.60

మురగేష్, రైతు, గుడిపల్లి

నష్టమొచ్చిందని సాగు చేయలేదు : అప్పయ్యగౌడ్, గుడిపల్లి

గత ఏడాది నవంబర్ నెలలో ఎకరా పొలంలో టమోటా సాగు చేశారు. ఫిబ్రవరి నాటికి పంట చేతికొచ్చింది. వర్షాలకు ఎక్కువ వైరస్ సోకింది. ధర పలకలేదు. లక్ష పెట్టుబడి పెట్టాను. పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. మార్చి నెలలోనే మరోసారి పంట వేసి ఉంటే ప్రస్తుతం పంట చేతికొచ్చేది. నష్టాలొచ్చేసరికి డీలా పడిపోయాను. ప్రస్తుతం ఎకరా పొలంలో క్యాబేజి సాగు చేశాను.

ద్రావిడ వర్సిటీ వీసీ రాజీనామా

ప్రజాశక్తి - గుడిపల్లి

ద్రావిడ విశ్వావిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్బంగా వర్సిటీ భోధన భోధనేతర సిబ్బందితో కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియం లో సమావేశాన్ని నిర్వహించారు. వర్సిటీ అభివద్ధికి తన వంతు కషి చేశానని, ద్రావిడ వర్సిటీ లాంటి సంస్థకు కొన్ని నెలలైనా విసిగా పని చేయడం అదష్టంగా, సంతోషంగా ఉందన్నారు. వర్సిటీలో తనకు సహకరించిన అందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్సిటీ మరింత అభివద్ధి కావాలని ఆకాంక్షించారు. వర్సిటీ సిబ్బంది శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు.

'ఆధునిక' సాగుతోనే వ్యవ'సాయం'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వ్యవసాయ అధికారులు సాగులో వస్తున్న ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, రైతులకు అండగా నిలబడాలని తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు అన్నారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో జిల్లా విస్తరణ అధికారులకు సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయో సైన్స్ ఇంటర్నేషనల్ (కాబి) సంస్థ వారు సాగులో డిజిటల్ యాప్ ల గురించి, ఆన్లైన్ కోర్సుల గురించి ఇచ్చిన శిక్షణలో ఆయన మాట్లాడారు. కాబి యాప్‌లు , కోర్సులు విస్తరణ అధికారులకు చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. అధికారులు వీటిని వినియోగించుకోవాలని కోరారు. కాబి దక్షిణ ఆసియా కోఆర్డినేటర్ మధు మంజరి యాప్ ల వినియోగం, ఆన్లైన్ కోర్సులు వినియోగం గురించి శిక్షణ ఇచ్చారు. అత్యంత విలువైన ఈ సేవలు భారతదేశంలో కాబి ఉచితంగా అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ భాస్కరయ్య, జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి ఏఓ లు శశికళ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

నేడు, రేపు మహతిలో ఏకపాత్రాభినయాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

టీటీడీ మహతి ఆడిటోరియం నందు ఈనెల 29 , 30 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఏకపాత్రాభినయాలు బూడిద , పార్వతీ కళ్యాణం పద్య నాటకాలు ప్రదర్శిస్తామని సుబ్బరాజు నాట్య కళాపరిషత్ స్థాపకులు.. కళాతపస్వి . కోనేటి సుబ్బరాజు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా ముందు పాత్రధారులు శాంభోలు హరినాథ్ , ఓ . చంద్రబాబు నాయుడు , గోపాల్ రావు , ముని సుబ్రహ్మణ్యం తదితరులతో కలిసి సుబ్బరాజు మాట్లాడుతూ.. ప్రత్యేకంగా ఈ రెండు రోజులు సాయంత్రం 7 గంటలకు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఈ నాటకోత్సవాలకు విచ్చేయను న్నారని తెలియజేశారు. వీరితోపాటు స్థానిక బిజెపి నేతలు నవీన్ కుమార్ రెడ్డి , గుండాల గోపీనాథ్ తో పాటు టీటీడీ రిటైర్డ్ డిఇఓ చిన్నంగారి రమణ , టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం , బై అండ్ సేవ్ మధు , గోల్కొండ వెంకటేష్ తదితరులు అతిథులుగా హాజరుకానున్నారని.. తెలియజేశారు. ఎన్టీఆర్ జయంతికి జరపాల్సిన ఈ నాటకోత్సవాలను ఎలక్షన్ రావడం వలన ఇప్పుడు జరుపుతున్నామని వివరణ ఇచ్చారు.

1న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

టీటీడీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ నందు కాంటాక్ట్ పద్ధతిన జనరల్ మేనేజర్ పోస్ట్ కు జులై 1న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఆ బ్యాంకు ప్రెసిడెంట్ అడసలపల్లి వాసు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్టర్‌గా పనిచేసి పదవి విరమణ పొంది, 65 సంవత్సరాలు లోపు వయసున్న వారు అర్హులని పేర్కొన్నారు. ఒకటవ తేదీన ఉదయం 11 గంటలకు బ్యాంకు వద్ద జరిగే ఇంటర్వ్యూకు ఆసక్తిగలవారు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 77807 95330, 99596 70942 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఈవీఎంలు భద్రపరిచిన గోదాము తనిఖీ

ప్రజాశక్తి -రేణిగుంట

ఈ ఏడాది సార్వత్రిక సాధారణ ఎన్నికల్లో ఉపయోగించిన అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర శుక్రవారం ఉదయం రాజకీయ పార్టీల నాయకులతో కలసి తనిఖీ చేశారు. తిరుపతి జిల్లా, రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోదాము నందు ఈవీఎం యంత్రాలు , వివి ప్యాట్, బి యు లను భద్రపరిచి గోదాము నందు భద్రతా, సిసి కెమెరాల ఏర్పాటును, ప్రతి నెల తనిఖీలో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల్ కిషోర్, ఈవిఎం గోదాము ఇంఛార్జి, ఎస్ డి సి కోదండ రామిరెడ్డి పాల్గొన్నారు.

యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

ఎస్వి యూనివర్సిటీ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శి నాగేంద్ర, వినోద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి అక్బర్, రవి నూతన ఇంచార్జ్ రిజిస్ట్రార్‌కు అభినందనలు తెలియజేస్తూ, యూనివర్సిటీ హాస్టల్ సమస్యల పై చర్చించారు. హాస్టల్‌లో మెస్స్ సమస్యలు ఉన్నాయని, మెస్సు కమిటీ వేయకుండా అధికారులే టెండర్స్ వేసుకొని నాణ్యమైన భోజనం అందించడం లేదని నాయకులు తెలిపారు. హాస్టల్‌లో ఎక్కువ ఫీజులు కట్టించుకున్నంత శ్రద్ధ హాస్టల్ సమస్యలు తీర్చడం లో హాస్టల్ నిర్వహణ అధికారులు విఫలం చెందారని విమర్శించారు. వైఫై రాకుండా యూనివర్సిటీ విద్యార్థులు ఆన్లైన్ క్లాస్, లు, విద్యా పరమైన సిరీస్ చూడకుండా ఆందోళన చెందుతున్నారని వెంటనే హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. నూతన డిగ్రీ అడ్మిషన్స్ మొదలవుతున్న సందర్భంగా ప్రైవేట్ కళాశాల లో యూనివర్సిటీ నామ్స్ ను పక్కన పెట్టి ఇష్టానుసరంగా అక్రమంగా ఫీజులు వసూల్‌కు పాల్పడుతూ, బుక్స్, స్టేషనరీ పేర్లతో, ఎగ్జామ్స్ ఫీజులు యూనివర్సిటీ ఫీజులకంటే రెండింతలు వసూలు చేస్తున్నారని, అలాంటి కళాశాలలపై విచారణ చేసి గుర్తింపు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఎఫ్.ఐ నాయకులు భార్గవ్ సాయి, కిరణ్, వీరేష్, చైతు పాల్గొన్నారు.

'రాజు'కేనా టిటిడి ఛైర్మన్ పట్టం...?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులుగా కేంద్ర మాజీ మంత్రి, విజయనగరానికి చెందిన పూసపాటి అశోక్ గజపతిరాజును నియమించినట్లు సమాచారం. ఈ మేరకు త్వరలోనే ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రానున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రం నుంచి పోటీ చేయకుండా తన కుమార్తెను విజయనగరం నుంచి నిలబెట్టి గెలిపించుకున్నారు. టిడిపిలో సీనియర్ నేత కావడంతో ఆయన సేవలు వినియోగించుకోవాలని, అందుకే బోర్డు ఛైర్మన్ పదవి కట్టబెట్టనున్నారని తెలుస్తోంది. అయితే ఈ ఛైర్మన్ పోస్టు కోసం రఘురామకృష్ణంరాజు, కొణిదెల నాగబాబు, సినీ నటుడు మురళీమోహన్, సిని నిర్మాత అశ్వనీదత్‌లు పోటీ పడినప్పటికీ అశోక్ గజపతిరాజుకే కట్టబెడతారని తెలుస్తోంది.

సముద్రాల సులక్షణ పద్మజకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో గహ విజ్ఞాన శాస్త్ర పరిశోధక విద్యార్థిని సముద్రాల సులక్షణ పద్మజకు విశ్వవిద్యాలయం డాక్టర్ ప్రదానం చేసింది. గహ విజ్ఞాన శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ జ్యోతి పర్యవేక్షణలో " డయాబెటిస్, మెల్లిటీస్ ఇన్ అర్లీ అడల్ట్స్ డైటరీ మేనేజ్మెంట్ (ఏజ్ గ్రూప్ 22-40 ఇయర్స్)" అనే అంశంపై నేచురల్ ఫుడ్స్ ను దాల్చిన చెక్క, గుమ్మడికాయ గింజలు, స్పైరూలీన, లక్ష్మణ ఫలం ఆకులు క్రమమైన పద్ధతుల ఉపయోగించి డయాబెటిస్ ను అదుపు చేయడానికి పరిశోధన చేసి గ్రంథం సమర్పించినందుకు ఎస్ సులక్షణ పద్మజాకు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ ను ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ జీవనజ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గహ విజ్ఞాన శాస్త్ర ప్రొఫెసర్స్, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

నవభారత నిర్మాతలు ఉపాధ్యాయులే

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ నవభారత నిర్మాతలు ఉపాధ్యాయులేనని వక్తలు ఉద్ఘాటించారు. స్థానిక బైరాగపట్టెడ లోని మహాత్మా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో సుంకర ప్రభావతి సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ మురుగన్ అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి .శేఖర్ విశిష్ట అతిథిగా, తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే బాలాజీ, అర్బన్ మండల ఎంఈఓ 2 బి భాస్కర్ నాయక్ ,స్థానిక వార్డు కార్పొరేటర్ తూకివాకం శాలిని మహేష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వత్తి గొప్పదన్నారు. రామానాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వాసు, ఉపాధ్యాయులు బండి మధుసూదన రెడ్డి, రవికుమార్, ముని శారద తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా బ్రేక్ టికెట్లు

ప్రజాశక్తి -తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాల విషయంలో గత వైకాపా ప్రభుత్వం నేతలు అక్రమాలకు పాల్పడ్డారని జనసేన నేత కిరణ్ రాయల్ ఆరోపించారు. ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫార్సు లేఖకు తోమాల సేవలు ప్రత్యేక దర్శనాలు ,బ్రేక్ దర్శనాలు కలిపి రోజుకు 54 టికెట్ల ను మంజూరు చేశారన్నారు. మాజీ మంత్రి రోజా, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి లు రోజూ తిరుమలలోనే తిరుగుతుంటారని, వారి సిఫార్సు లేఖకు ఎన్ని శ్రీవారి టికెట్లు పొందారో తెలియాల్సి వుందన్నారు.. ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని చెప్పారు..

అక్రమ కట్టడం కూల్చాలి

స్వరూపానంద అక్రమాలపై స్వామీజీల ఆందోళన
చర్యలు తీసుకుంటామన్న హామీతో...విరమణ

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో విశాఖ శారదా పీఠం ఆక్రమణలను టీటీడీ వెంటనే తొలగించాలని ఏపీ సాధు పరిషత్తు అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్ చేసారు. సాధు పరిషత్ లోని స్వామిజీలు శుక్రవారం శారద పీఠం ఆక్రమణలను పరిశీలించారు. తిరుమలలో విశాఖ శారదా పీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారని, పీఠంలో ఒక్కరికి కూడా అన్నం పెట్టడం లేదని, పూజలు చేయడం లేదని, 4 అంతస్తులకు అనుమతి ఇస్తే 6 అంతస్తులు కట్టారని, గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయించి దోపిడీకి పాల్పడుతున్నారని, 5 వేల చదరపు గజాలకు అనుమతి ఇస్తే 10వేల చదరపు గజాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేసి భక్తుల ప్రాణాలతో విశాఖ పీఠం వాళ్లు చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని స్వామిజీ అన్నారు. అనంతరం పీఠం వద్ద స్వామిజీలు దీక్షకు కూర్చున్నారు. దాంతో అక్కడికి చేరుకున్న టీటీడీ రెవెన్యూ అధికారులు మీ అభ్యంతరాలు, డిమాండ్ లను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్తామని...త్వరలో పరిష్కరిస్తామని నచ్చచెప్పడంతో స్వామిజీలు దీక్ష విరమించారు.

తుడా స్థలానికి స్టేటస్‌కో

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి అర్బన్ మండలం మంగళం పరిధిలోని తిరుమలనగర్ పంచాయతీలో తిరుపతి-కరకంబాడీ ప్రధాన రాష్ట్ర రహదారికి ఆనుకొని ఉన్న తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) సర్వే నెంబర్ 176/2లో 1.21 ఎకరాల భూమి ఉంది. ఎప్పటి నుండో సదరు స్థలంలో తుడా అధికారులు చింత చెట్లను పెంచుతున్నారు. సదరు సర్వే నెంబర్‌లో 40 సెంట్ల భూమిని ఈ ఏడాది ఫిబ్రవరి 12వ తేదీన తుడా అధికారులు బి.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తికి 5 ఏళ్ళపాటు లీజుకు ఇచ్చారు. నెలకు లీజు ప్రతిపాదికన తుడాకు 46 వేల రూపాయలు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. అయితే చెన్నాయిగుంట గ్రామస్థులు, రామచంద్రానగర్ నివాసితులు తాము ఎప్పటి నుండి గ్రామ దేవతగా పూజలు చేసుకుంటున్న ఆలయం రోడ్డు విస్తరణలో పోయే ప్రమాదం ఉందని, పక్కనే ఉన్న తుడాకు చెందిన స్థలంలో ఆలయాన్ని పున్ణనిర్మించుకోవడానికి అనుమతులు కోసం అప్పటి తుడా ఛైర్మన్‌గా ఉన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. అయితే ఎటువంటి అధికారిక ఉత్తర్వులు లేకనే ఆలయ పున్ణనిర్మాణ పనులు మొదలు పెట్టడంతో తుడా అధికారులు అడ్డుకున్నారు. తర్వాత ఏమి జరిగిందోగాని గ్రామస్థుల ఆకాంక్ష మేరకు ఆలయ పున్ణనిర్మాణానికి పనులు ప్రారంభించారు. అయితే తుడాకు చెందిన స్థలాన్ని తమదంటూ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. అయ్యాస్వామి కుమారుడు సురేష్ అనే వ్యక్తి చెన్నాయిగుంట గ్రామస్థులు, మాజీ ఎంపిటీసి సుబ్రమణ్యం, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఓ, తిరుపతి అర్బన్ మండల రెవిన్యూ అధికారులు, తుడా వీసి, తుడా అధికారులను పార్టీలుగా చేసి పిల్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు తుడాకు చెందిన స్థలానికి ఈ ఏడాది మే 2వ తేదీన హైకోర్టు స్టేటస్ కో ఇచ్చింది.

ఆక్రమణ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటాం:తుడా వీసి

గతంలో ఇదే స్థలం కోసం....

గతంలోనూ తుడాకు చెందిన సదరు స్థలాన్ని తమకు కేటాయించారని అయ్యాస్వామి, సురేష్ అనే వ్యక్తులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. అయితే వారు వారికున్న ఆధారాలను కోర్టుకు చూపించలేదు. మరోవైపు అయ్యాస్వామికి ఎటువంటి భూమిని మంజూరు చేయ్యలేదని రెవిన్యూ అధికారులు కోర్టుకు తెలపడంతో కోర్టువారు ఆ పిటిషన్‌లను కొట్టివేసింది. ఇప్పుడు మళ్ళీ తుడాకు చెందిన స్థలం తమదంటూ హైకోర్టులో పిల్ దాఖలు చేసి స్టేటస్‌కో తీసుకొచ్చారు.

తుడా భూములను స్వాధీనం చేసుకుంటాం :
వెంకటరనారాయణ, తుడా ఇంఛార్జ్ వైస్ ఛైర్మన్ తిరుపతి.

స్టేటస్‌కో రద్దైన వెంటనే తుడా ఆక్రమిత స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటాం. అలానే చెన్నాయిగుంట , రామచంద్రానగర్ వద్ద ఎటువంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా తుడాకు చెందిన 11 సెంట్ల భూమిని ఆక్రమించి ఆలయ నిర్మాణం చేస్తున్నారు. సదరు భూమిని స్వాధీనం చేసుకుంటాం.

రేషన్ గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు ప్రభుత్వ రేషన్ గోడౌన్‌ను తిరుపతి ఇన్‌ఛార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు సక్రమంగా రేషన్ సరఫరా చేస్తున్నారా ? అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పుత్తూరు తహశీల్దార్ శ్రీనివాస గౌడ్, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారును ఆదేశించారు. ఏ డీలర్ అయినా సమస్యలపై ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గురుస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యవేడుకు 'హౌసింగ్ డీఈ కార్యాలయం'

హౌసింగ్ అధికారుల స్పందనతో మార్పు

నాగలాపురం నుండి సత్యవేడుకు మార్చిన హౌసింగ్ డీఈ కార్యాలయం

ప్రజాశక్తి - సత్యవేడు: నాగలాపురంలో కొనసాగుతున్న హౌసింగ్ డీఈ కార్యాలయాన్ని ఎట్టకేలకు సత్యవేడుకు మార్చారు. డీఈ కార్యాలయం నియోజకవర్గ కేంద్రం సత్యవేడులో లేకుండా నాగలాపురంలో కొనసాగడంపై దిన పత్రికల్లో ప్రత్యేక వార్తా కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై హౌసింగ్ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో నాగలాపురంలో కొనసాగుతున్న డీఈ కార్యాలయాన్ని సత్యవేడుకు మార్చాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ క్రమంలో గురువారం హౌసింగ్ ఈఈ మోహన్ రావు ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి హౌసింగ్ డీఈ సత్యనారాయణ తన కార్యాలయాన్ని స్థానిక ఏఈ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్నారు. దీంతో డీఈ కార్యాలయానికి సంబంధించిన సిబ్బంది ఇకపై ఇక్కడే లబ్దిదారులకు అందుబాటులో ఉంటూ పని చేయనున్నారు. అయితే గత ఏడాది ఇక్కడ చోటు లేకపోవడంతో కొన్ని పరిణామాల వల్ల డీఈ కార్యాలయాన్ని నాగలాపురానికి మార్చారు. ప్రస్తుతం స్పందించిన హౌసింగ్ అధికారులు డీఈ కార్యాలయాన్ని సత్యవేడుకు మార్చారు.

డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఏ, బికాం, బిఎస్‌సి, మూడేళ్లు, నాలుగేళ్ల కోర్సులలో చేరేందుకు ఇంటర్మీడియేట్ అర్హత కలిగిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల రాయితీలతో పాటు చక్కని వసతి వుందని తెలిపారు. గూడూరు డివిజన్‌లో ఎస్‌సి, ఎస్‌ఎస్‌ఏ వున్న ఏకైక డిగ్రీ కళాశాల ఎస్‌కేఆర్ మాత్రమేనని ఎంతో అనుభవజ్ఞులైన ప్రభుత్వ అధ్యాపకులు కళాశాలలో చేరిన విద్యార్థులకు పోటీ పరీక్షలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉన్నత చదువులు, స్వయం ఉపాధికి ఇంటర్న్‌షిప్ సదుపాయం కల్పిస్తున్నారన్నారు. విశాలమైన ఆటస్థలం కలిగి ఎంతో మందిని క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న కళాశాలలో ప్రవేశం పొందాలని ప్రిన్సిపాల్ కోరారు. వివరాలకు కళాశాల కార్యాలయంలో కాని, 9866008662, 9553558613 నెంబర్లను కాని సంప్రదించాలన్నారు.

పింఛన్ల పంపిణీపై సమీక్ష

ప్రజాశక్తి - చిట్టమూరు: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో, సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీపై ఎంపీడీవో విజయ్ నాగరాజు శుక్రవారం సమీక్షించారు. జులై పింఛన్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ద్వారా జూలై 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేసేందుకు సిద్ధంగా వున్నామని తెలిపారు. కొన్ని రకాల పింఛన్లు పెంపు, అరియర్స్ నగదు పంపిణీ విషయంలో సంబంధిత సచివాలయ ప్రధాన సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు, సంక్షేమ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్లకు తగు జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు. ప్రస్తుత సీజన్‌లో అపరిశుభ్ర పరిసరాల వల్ల ఏర్పడే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెత్తా చెదారాలను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో తొలగించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా, డయేరియా తదితర అంటు వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో నాగరాజు పంచాయతీ అధికారులకు సూచించారు.

మినీ గురుకులంలో విద్యార్థినుల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఏపిటిడబ్ల్యూఆర్ మినీ గురుకుల పాఠశాలలో శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు శ్యామ్ యాదవ్ దాతృత్వంతో తొమ్మిది మంది విద్యార్థినుల జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా సామూహిక జన్మదినాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం 9 మంది విద్యార్థినుల చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్ మాస్టర్ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

నేడు బిఎస్‌ఎన్‌ఎల్ లోక్ అదాలత్

ప్రజాశక్తి- వెంకటగిరి: వెంకటగిరి కోర్టు ప్రాంగణంలో బిఎస్‌ఎన్‌ఎల్ లోక్ అదాలత్ శనివారం నిర్వహించనున్నట్లు డిఈ అంకయ్య, ఏఈ నాగేశ్వరరావు , జెటిఓ కామేశ్వరరావు లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బకాయిలు ఉన్న బిఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బాధ్యతగా ఉండాలి: ఆర్డీవో

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు బాధ్యతగా ఉండాలని శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి కోరారు. తొట్టంబేడు తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసే వేనాటి మురళీధర్ రెడ్డి, బసవయ్యపాళెం వీఆర్వోగా పనిచేసే పోలినేని మురళినాయుడు ఈ నెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వారికి సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ఆర్డీవో రవిశంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురళీధర్ రెడ్డి, మురళినాయుడు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించారని కొనియాడారు. ఇతర ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తహశీల్దారు శివరామ సుబ్బయ్య, డిప్యూటీ తహశీల్దారు ఎర్రబెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మురళీధర్ రెడ్డి, మురళీనాయుడు ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండేవారన్నారు. అలాంటి వారు నేడు ఉద్యోగ విరమణ పొందడం బాధాకరమే అయినా ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు తప్పదన్నారు. అనంతరం వీరికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం ఎస్‌వీపురం ఎంపిపియస్ పాఠశాలలో పనిచేస్తున్న శ్రీనివాస్ వర్మ, యువ శ్రీ తల్లి ధన లక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా 125 మంది విద్యార్థులకు 25 వేల రూపాయలు విలువచేసే నోటు పుస్తకాలు, పలకలు, జామెంట్రీ బాక్సులు, వివిధ వస్తువులను హెచ్ఎం ప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శనం, రంగయ్య, చంద్రయ్య, నరసింహారెడ్డి, కోమల రాణి, మురళీకృష్ణ, చంద్రశేఖర్, శ్రీనివాస రెడ్డి, చందన, వాసవి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రుతు పవనాల ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారిన దృష్ట్యా నీటి ద్వారా, దోమల ద్వారా అంటు వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ప్రజలు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వ పాత్రలను ప్రతి శుక్రవారం శుభ్రపరిచి ఆరబెట్టి తిరిగి వినియోగించుకోవాలని సూచించారు.

మున్సిపల్ కౌన్సిలర్లతో నేదురుమల్లి సమావేశం

ప్రజాశక్తి - వెంకటగిరి: వెంకటగిరి మున్సిపల్ కౌన్సిలర్లతో వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి స్థానిక ఆయన నివాసం ఎన్‌జిఆర్ భవనంలో శుక్రవారం సమా వేశం నిర్వహించారు. వార్డులలో వైసిపి కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారు. అభివృద్ధి చేసే అధికార పార్టీకి సహకరిస్తామని, వైసిపి కార్యకర్తలు, నాయకులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. అనంతరం నియోజక వర్గంలోని పలు మండలాల వైసిపి నాయకులు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

అప్రమత్తంగా వుండాలి..

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రజలు అప్రమత్తంగా వుండాలని బుచ్చినాయుడు కండ్రిగ వైద్యాధికారి దివాకర్ సూచించారు. మండలంలోని కాండం పంచాయతీని శుక్రవారం ఆయన సందర్శించారు. ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే డయేరియా రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని కాంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వర్షాలలో డయేరియా వచ్చే ప్రమాదం ఉందని అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.

ఎంబీఏ ఫలితాల్లో 'ఎడ్జ్ ఇంటర్నేషనల్ బీ' ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్: 2023-24 విద్యా సంవత్సరానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన ఎంబీఏ కోర్సు 3వ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక బంగారుపాళ్యంలోని ఎడ్జ్ ఇంటర్నేషనల్ బీ-స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల డైరెక్టర్ జి.భాస్కర రెడ్డి తెలిపారు. వీరిలో రాణి, తరుణ్య, ఎన్.విశ్వ శ్రీ, జీ.యుగంధర్ రెడ్డి, అర్షియా అమ్ముమ్, జాన్సి రాణి ఉత్తమ ర్యాంకులు సాధించి అత్యుత్తమ ఫలితాలతో మెరిశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్ జి.భాస్కర రెడ్డి, ప్రిన్సిపాల్ వై. సతీష్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

తాగునీటి సమస్య రానివ్వొద్దు

- మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించండి
- నింద్ర మండల సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యేల ఆదేశం

సమావేశంలో పాల్గొన్న చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే భాను ప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నింద్ర మండలం లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముంద స్తు చర్యలు చేపట్టాలని చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నింద్ర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో నిర్వహించిన నింద్ర మండల సర్వసభ్య సమావేశానికి కలెక్టర్ సుమిత్‌కుమార్, నగరి శాసన సభ్యులు గాలి భానుప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు సిసి రోడ్లకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ మండల సమగ్రాభివృద్ధికి అవస రమైన అన్ని చర్యలు చేపట్టాలని అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఎంపీపీ దీప, ఎంపీడీఓ భవాని, తహశీల్దారు నాగమణి, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

'వంద రోజుల లక్ష్యం'ను సిద్ధం చేయాలి

సచివాలయ ఇంజనీర్లకు గృహ నిర్మాణ శాఖ ఈఈ ఆదేశం

మాట్లాడుతున్న హౌసింగ్ అధికారులు

ప్రజాశక్తి - సత్యవేడు: పక్కా గృహ నిర్మాణ ప్రగతి, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై వంద రోజుల లక్ష్యంను సిద్ధం చేయాలని గృహ నిర్మాణ శాఖ ఈఈ మోహన్ రావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణానికి సంబంధించి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికపై ఆయన సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మోహన్ రావు మాట్లాడుతూ రానున్న వంద రోజుల్లో చేపట్టి పూర్తి చేయాల్సిన పనులపై తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా గతంలో నిర్మించిన పాత ఇళ్లకు సంబంధించి బిల్లులు పెండింగ్, ఆన్‌లైనులో అప్‌లోడ్ కానివి తదితర వివరాలను సచివాలయాల వారిగా గృహ నిర్మాణ శాఖ నుంచి తీసుకోవాలని ఆయన సచివాలయ ఇంజనీర్లకు సూచించారు. ఇప్పటికే లే అవుట్‌లలో కొనసాగుతున్న గృహ నిర్మాణా లకు సంబంధించి పనుల పురోగతిని సమీక్షించు కోవాలన్నారు. ప్రధానంగా లే అవుట్‌లలో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. మండలంలో 19 లే అవుట్లలో 1504 పక్కా గృహాలు గతంలో మంజూరు అయిందన్నారు. ఇందులో 647 పక్క గృహాలు పూర్తయ్యాయని ఆయన వివరించారు. 42 పక్కా గృహాలు స్లాబ్ దశలో ఉన్నాయని, ఇంకా 283 పక్కా గృహాలు ప్రారంభం కాలేదన్నారు. వీటి అన్నింటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర, హౌసింగ్ డిఈ సత్య నారాయణ, ఇన్‌ఛార్జి ఏఈ సుబ్రహ్మణ్యం, పలువురు సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

స్థానికులకు ప్రతి మంగళవారం శ్రీవారి దర్శనం : ఆరణి

ప్రజాశక్తి -తిరుమల: టిటిడి పాలక మండలి ఏర్పాటు అయ్యాక స్థానికులకు ప్రతి మంగళవారం శ్రీవారి దర్శనం ఉంటుందని, ఇప్పటికే సీఎం, పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లానని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల తర్వాత మొదటి సారి ఆయన తిరుమల స్థానికులతో సమావేశమయ్యారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలాజీ నగర్ స్థానికుల సమస్యలను 90 రోజుల్లో పరిష్కరించాలని సీఎం ఆదేశించారని, టిటిడి అధికారులు కూడా వెంటనే స్థానికుల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. శ్రీవాణి, ఇతర దర్శనాలల్లో అవినీతిపై విజిలెన్స్ విచారణపై చట్టం తన పని తాను చేసుకుంటుందని అన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి -తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో తెలంగాణ ఎమ్మెల్సీ సుంకర రాజు, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అలాగే నటి హేమ శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవ్ పార్టీ కేసులో షరతులతో కూడిన బెయిల్ వచ్చిందన్నారు. శ్రీవారి దర్శనం బ్రహ్మాండంగా జరిగిందన్నారు. రేవ్ పార్టీపై అనేక కథనాలు మీరే రాశారని, మీకే తెలియాలి అంటూ మీడియాను ఉద్దేశించి సెటైర్లు వేశారు.

తిరుమల హోటళ్లలో నాణ్యమైన భోజనం అందించాలి : ఈవో

ప్రజాశక్తి - తిరుమల: తిరుమలకు విచ్చేసే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించడమే టీటీడీ లక్ష్యమని ఈవో జె శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో శుక్రవారం సాయంత్రం ఈవో, జేఈవో వీరబ్రహ్మంతో కలిసి తిరుమలలోని హోటళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ, సరసమైన ధరలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి ప్రముఖమైన హోటళ్లతో జాబితా రూపొందించడానికి ఇండియన్ క్యులినరీ ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకులు చలేశ్వరరావు, తాజ్ హోటల్స్ (జీఎం) చౌదరి సూచనలను ఆహ్వానించినట్లు తెలిపారు. ముందు తిరుమల ఎస్టేట్స్ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తిరుమలలోని హోటళ్ల గురించి వివరించారు.

టిటిడి ఐటి విభాగంపై సమీక్ష

టీటీడీ ఐటి విభాగం భక్తులకు అందిస్తున్న వివిధ సేవల గురించి జియో బృందంతో ఆయన సమీక్షించారు. అనంతరం ఆలయ సిబ్బంది, పోటు కార్మికులతో ప్రసాదాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ట్రాన్స్‌పోర్ట్ శేషారెడ్డి, ఐటీ మేనేజర్ నాదముని, జియో సంస్థ ప్రతినిధులు మోషిన్ అబ్బాస్, విజయ్ కుమార్, మంజీత్, పోటు కార్మికులు పాల్గొన్నారు.

5,178 మందికి పింఛన్లు: ఎంపీడీవో

మాట్లాడుతున్న ఎంపిడివో త్రివిక్రమరావు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: పెంచిన పెన్షన్లను జూలై 1వ తేదీ మండలంలో 5,178 మందికి పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో త్రివిక్రమరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుచ్చినాయుడు కండ్రిగ మండల పరిధిలోని పెన్షన్ దారులకు మూడు కోట్ల 48 లక్షల 95 వేల 500 వందల రూపాయలు సచివాలయ సిబ్బంది ద్వారా 5178 పెన్షన్ దారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పెన్షన్లను పింఛనుదారుల వేలిముద్ర, ఫేస్ రీడింగ్, హై రీడింగ్, ద్వారా ఆన్‌లైన్‌లో వాళ్లని గుర్తించి పంపిణీ చేస్తామన్నారు. వితంతువులు, వృద్ధుల పెన్షన్లు 3వేల నుండి 4వేల రూపాయలకు, వికలాంగుల పెన్షన్ 4వేల నుండి 6వేల రూపాయలకు, డయాలసిస్ పేషెంట్ పెన్షన్, పక్షవాత పెన్షన్లు 5వేల నుండి 10వేల రూపాయలకు ప్రభుత్వం పెంచి ఇస్తోందని మీడియాతో తెలిపారు. ఈ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి పెన్షన్ దారులకు అందజేస్తారని ఆయన అన్నారు. జూన్ నెలలో 3వేలు, జూలై నెల 4వేలు మొత్తం ఏడు వేలు ఒక్కో పెన్షన్ దారుడికి అందజేస్తారని ఒకటో తేదీ తప్పకుండా తీసుకోవాలని బుచ్చినాయుడు కండ్రిగ ఎంపిడివో తెలిపారు.

రైతులకు అధిక దిగుబడి వంగడాలు

- ఐకార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్ రాజ్ శర్మ

ప్రజాశక్తి - క్యాంపస్ : దేశంలోని అన్ని రాష్ట్రాలలోని రైతులకు చిరుధాన్యాలలో అధిక దిగుబడి వంగడాలను అందిస్తామని ఐకాన్ డిప్యూటీ జనరల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్ రాజ్ శర్మ పేర్కొన్నారు. ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధన మండలి, ధాన్యాల పరిశోధన సంస్థ హైదరాబాద్ వారి సమితి ఆధ్వర్యంలో అఖిల భారత చిరుధాన్యాల పరిశోధన సదస్సు ముగింపు సమావేశం శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ మెట్ట ప్రాంతాలలో, వర్షాభావ ప్రాంతాలలో పండించే రైతులకు సరికొత్త వంగడాలను అందించేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారన్నారు. దేశంలో వివిధ వాతావరణ పరిస్థితులను అనుగుణంగా చీడపీడలను తట్టుకొని, అధిక దిగుబడితో పాటు అధిక పోషక విలువలు కలిగిన రకాలను, వంగడాలను వివిధ రాష్ట్రాలలో సాగు చేయడానికి ఐకార్ తరపున సిఫారసు చేస్తున్నామన్నారు. చిరుధాన్యాలలో నూతన వంగడాలను, రకాలను తమ విస్తృత పరిశోధన ద్వారా సరికొత్త వంగడాలను తీసుకువచ్చిన పరిశోధన కేంద్రాన్ని జాతీయస్థాయిలో ప్రతిభను ఆధారంగా ఘనంగా సత్కరించి నిధులను కేటాయిస్తామన్నారు. ఈ జాతీయ స్థాయి సదస్సులో చిరుధాన్యాల పరిశోధన ఫలితాలు, చిరుధాన్యాల పంటలలో ఉత్పత్తి, ఉత్పాదకను పెంచే వివిధ రకాల వంగడాల గురించి చర్చించామన్నారు. భవిష్యత్తులో ఆహార భద్రత, పోషక విలువల భద్రత సాధించే దిశగా జరిగిన ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా చిరుధాన్య పంటలలో జరిగిన పరిశోధన ఫలితాలను విశ్లేషించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఈశ్వరరామిరెడ్డి డాక్టర్ తార సత్యవతి, డాక్టర్ మధుసూదన, డాక్టర్ శారదా జయలక్ష్మి దేవి, డాక్టర్ ఎస్ కె ప్రధాన్, డాక్టర్ పివి సత్యనారాయణ, దేశంలోని వివిధ పరిశోధనా కేంద్రాల నుంచి విచ్చేసిన వ్యవసాయ, చిరుధాన్యాల శాస్త్రవేత్తలు, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం అసోసియేట్ డీన్ డాక్టర్ సుమతి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నడిపిద్దాం...

చంద్రగిరి అధికారులు, నాయకులకు ఎమ్మెల్యే పిలుపు

ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి): గత పది సంవత్సరాలుగా అభివృద్ధి ఆనవాళ్లు ఎరుగని చంద్రగిరిని అభివృద్ధి పథంలో నడిపించడానికి అధికారులు, నాయకులు అందరూ చేయి చేయి కలపాల్సిన అవసరం ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో ఏ పని ప్రారంభించాలన్న చంద్రగిరి నుంచి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే గతంలో చెప్పిన మాట ప్రకారం శుక్రవారం అక్కడ పార్టీ నాయకులతో చర్చించి చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకున్నారు.చంద్రగిరి పట్టణం కొత్తపేట ఎంజి బ్రదర్స్ లేఅవుట్ లో ప్రభుత్వానికి ఇచ్చిన రెండు ఎకరాల స్థలాన్ని సర్వే చేసి గుర్తించాలని అందులో చక్కటి గార్డెన్ తో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నాని అధికారులతో చర్చించారు. మూలస్థాన ఎల్లమ్మ కొండ చుట్టూ తిరునాళ్లలో తోట ఉత్సవం నిర్వహించే పురాతన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ఆవరణలో ఉన్న కోనేటిని ఎమ్మెల్యే పరిశీలించారు. కోనేటి మరమ్మతులు చేసి ఆధునీకరించాలన్నారు.

ఎమ్మెల్యే పేరుతో వసూలు చేస్తే చర్యలు..

రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే, రిజిస్ట్రార్ అధికారి, సిబ్బంది, దస్తావేజుల లేఖర్లతో మా ట్లా డుతూ గతంలో రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే రైతుల నుంచి ఎమ్మెల్యే పేరు చెప్పి మా మూళ్లు వసూలు చేసే వారని తన దృష్టికి వచ్చిం దన్నారు. ఇప్పుడు కూడా చెవిరెడ్డి ఎమ్మెల్యే అనే భ్రమలో మీరు ఉన్నట్లు అనిపిస్తోందని అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, NAIDUPETA
O.S NO 96 / 2020
Rudraraju. Sankar Raju ...Plaintiff
V.S
Ayyaparaju.Raghurama Raju ...Defendant
To
Ayyaparaju.Raghurama Raju, Son of Ramaraju, Yenuguwada Village, Ozili Mandal, Tirupathi Dt.
Whereas the plaintiff filed the suit against you for recovery of suit amount with subsequent interest basing on the promissory note dt 26-9-2017 for Rs 2,48,000/-. As such you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 2nd day of July 2024 at 10-30 a.m to answer the claim and as the day fixed for your appearance is appointed for the final disposal of the suit, you must be prepared to produce on that day all the witness upon whose evidence and all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence
S.GANGIREDDY, M.A,B.L
ADVOCATE FOR THE PLAINITFF
GUDUR, CELL NO :9440658156

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India
भारत सरकार का उपक्रम A Goverment of India Undertaking
తిరుపతి ప్రధాన శాఖ (43590), అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి & పోస్ట్), తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 9137543590
అమ్మకానికి సంబంధించి తెలియజేస్తూ రుణగ్రహీతకు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్2002 లోని రూల్ 6(2) / 8(6))
టు: 1)రుణగ్రహీతలు:1(ఎ) శ్రీ పి.మురళీధర్‌చౌదరి, తండ్రి పి.జనార్ధన్ నాయుడు, 1బి)శ్రీమతి పి.రూపారాణి భర్త పి.మురళీధర్ చౌదరి ఇరువురి నివాసం: డి.నెం.3-12-1, ఫ్లాట్ నెం.122, శ్రీనివాసపురం, తిరుచానూరు, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501
విషయం: SARFAESI చట్టం క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి ప్రధాన శాఖ(43590), తిరుపతి వారికి బకాయి వున్న మొత్తాన్ని రాబట్టుకొనుటకు శ్రీ పి.మురళీధర్ చౌదరి, తండ్రి పి.జనార్ధన్ నాయుడు గారికి చెందిన ఆస్తి అమ్మకం
* * * * *
మీరు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుపతి శాఖ (43590), అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి & పోస్ట్) వారు తేది: 19.11.2019 న బ్యాంకుకు బకాయి వున్న మొత్తం సకాలంలో చెల్లించాల్సిందిగా డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు. మీరు బకాయిలు సకాలంలో చెల్లించుటలో విఫలమైనందున అధీకృత అధికారి వారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(4) అనుసరించి దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది: 09.03.2020 న స్వాధీనం చేసుకున్నారు.
బ్యాంకు వారు సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు మీ బకాయిలను బ్యాంకుకు చెల్లించియుండలేదు. కావున దిగువ తెలిపిన ఆస్తులను ఈ నోటీసు తీసుకున్న రోజు నుండి 30 రోజులలోపు ఆన్‌లైన్ పద్ధతిలో బహిరంగ వేలం వేయుటకు అవశ్యకత ఏర్పడినది. ఆస్తి యొక్క ధరావత్తుతో సహా ఈవేలం తేది, సమయం మరియు ఈవేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలను మీకు విడిగా తెలియజేయబడును.
కావున మీరు బ్యాంకుకు బకాయి వున్న మొత్తం, తదుపరి వడ్డీ, ఖర్చులు, బ్యాంకు వ్యయాలను బ్యాంకు వారు విక్రయనోటీసు ప్రచురించే తేదీ లోపు చెల్లించిన యెడల ఆస్తుల విక్రయానికి సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోబడదు. సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనది.
స్థిరాస్తి వివరములు:- తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, సాయినగర్ గ్రామ పంచాయతీ, సాయినగర్, 4వ వార్డు, తుడాపార్కు ఎదురుగా, శ్రీనివాసపురం, అవిలాల గ్రామలెక్కదాఖలా సర్వే నెం.326/3సి, 326/3డి, 326/5లోని డి.నెం.4-7/2 గల భూమిలో నిర్మించిన సాయిశ్రీనివాస పార్కు వ్యూ అపార్ట్‌మెంట్ 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.103 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 1200 చ.అ. & అవిభాజ్యవాటా విస్తీర్ణం 21.93చ.గ. శ్రీ పి.మురళీధర్ చౌదరి పేరున వున్నది. అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: లక్ష్మీపతి స్థలం, ఉత్తరం: రామచంద్రనాయుడు స్థలం, దక్షిణం: రోడ్డు, ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్‌టు స్కై, పడమర: ఓపెన్‌టు స్కై, ఉత్తరం: ఓపెన్‌టు స్కై, దక్షిణం:లిఫ్ట్, మెట్లు & కారిడార్.
ప్రదేశం : తిరుపతి
తేది : 25.06.2024
సం॥ చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో జరిమానా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, 15 మంది నిందితులను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరుపతిలో హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చొప్పున మొత్తం 15 మందికి 1,50 వేల రూపాయలు జరిమానా విధించారు. రోడ్డుపై వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కలుగజేసే, రోడ్డుకి ఇరువైపులా వ్యాపారాలు చేస్తూ వచ్చి, పోయేందుకు ఆటంకం కలిగిస్తున్నారని రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వ్యక్తులను (యు /ఎస్ 283 ఐపీసీ) కేసులు బనాయించి 44 మందిని కోర్టులో హాజరు పరిచారు. ఒక్కొక్కరికి 200 రూపాయలు చొప్పున మొత్తం 8,800 రూపాయలు జరిమానా విధించారని తిరుపతి ట్రాఫిక్ డిఎస్పి రమణ కుమార్ తెలిపారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును ఎస్పి వి హర్షవర్ధన్ రాజు అభినందించారు. యాత్రికుల, తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో విధులునిర్వర్తించాలని సూచించారు.

ఎర్ర చందనం పట్టివేత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఓ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ.10 లక్షలు విలువచేసే 17 ఎర్రచందనం దుంగలను గురువారం అర్ధరాత్రి శ్రీకాళహస్తి అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. స్థానిక శ్రీకాళహస్తి అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ మీడియాకు వివరించారు. కేవీబీపురం మండలం కాట్రపల్లి నుంచి వాహనంలో ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్నట్లు శ్రీకాళహస్తి అటవీశాఖ అధికారులకు ముందస్తు సమాచారం అందిందని తెలిపారు. ఆ మేరకు శ్రీకాళహస్తి శివారులోని రాజీవ్ నగర్ ప్రాంతం వద్ద సిబ్బంది గురువారం రాత్రి గస్తీ కాయగా అతివేగంగా వస్తున్న మహేంద్ర జైలో వాహనాన్ని తనిఖీ చేసి అఅందులో ఉన్న రూ. 10 లక్షలు విలువచేసే 17 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనాన్ని నడుపుతున్న గుమ్మడిపూడి చెందిన అరివి మోహన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. తలకోన, భాకరాపేట అటవీ ప్రాంతాల నుంచి కూడా ఎర్రచందనం అక్రమంగా తరలిపోతున్నట్లు ముందస్తు సమాచారం ఉందనీ, కూంబింగ్ నిర్వహించి దొంగలను పట్టుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డీఆర్వో జ్ఞానప్రకాష్, శ్రీకాళహస్తి పారెస్టు అధికారి లోకేష్, రామకృష్ణ, పురుషోత్తం, కార్తీక్ పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మృతుడు అనంతపురం జిల్లా, ఉరవకొండ మండలం, అంకంపల్లి కి చెందిన రమేష్ అలియాస్ సూరి(26)గా పోలీసులు గుర్తించారు. తిరుమల లోని ఓ షాపులో పనిచేస్తూ శిరీష్ కుమార్ తో కలిసి నివాసముంటున్నాడు. గురువారం రాత్రి కడుపు నొప్పిగా ఉందని తోటి స్నేహితుడికి చెప్పినట్లు సమాచారం. అయినా కడుపు నొప్పి తగ్గకపోవడంతో శుక్రవారం మధ్యాహ్నం అంబులెన్స్‌లో తరలిస్తుండగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి ఆధార్ కార్డు ఆధారంగా బంధువులకు సమాచారం అందించారు. తిరుచానూరు పోలీసులు అనుమానాస్పద కేసుగా గుర్తించి దర్యాప్తు చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ విద్యార్థుల తరపున గత ఏడాదిలో పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు వార్షవర్ధన్, గెర్షోమ్, యావేష్‌లకు నగదు ప్రోత్సాహంతో పాటు బహుమతులను ప్రధానోపాధ్యాయురాలు భారతి చేతుల మీదుగా శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను దృష్టిలో ఉంచుకుని ఇదే పాఠశాలలో చదివి ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. చదువుతోనే ఉన్నతి సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ దామోదర్ , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రిజిష్టర్‌లను పరిశీలిస్తున్న ఆర్‌డిడి ఎం శేఖర్‌రాజు

హోమియో వైద్యశాల సందర్శన

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): మంగళం పరిధిలోని ప్రభుత్వ హోమియో వైద్యశాలను ఆయు ష్ విభాగ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ (జోన్-4) డాక్టర్ ఎం శేఖర్‌రాజు శుక్రవారం ఆకస్మికం గా సందర్శించి వైద్యశాల రిజిష్టర్‌లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా హోమియో వైద్యాధి కారిణి ప్రసన్న లక్ష్మిని ఓపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారిణి ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా కమిషనర్ రాజేంద్రప్రసాద్ రూ.3.5 లక్షలను వైద్యశాల ఆధునీకరణ కోసం మంజూరు చేయించారన్నారు. స్థానికంగా హోమియో వైద్యసేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఉన్నత లక్ష్యంతో ఆధునీకరణకు నిధులు మంజూరు చేయించారని ఆ ఫలితం ప్రజలకు చేరాలని ఆర్‌డిడి శేఖర్‌రాజు ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యశాల సిబ్బంది తారకనాథ్, లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ